తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ ఆదివారం 11 - 10 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 2



## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను తీసుకెళ్లి దేవాలయాలు, వివిధ కూడళ్లలో ఒక్కచోట పెట్టి పాటలు పాడుతూ ఆడారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎస్ఎల్ఎన్ స్వామి వస్త్రాలయం ఆధ్వర్యంలో



అందమైన బతుకమ్మలు పేర్చిన మహిళలకు

చీరలు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల ఆంజనేయులు, సర్పంచ్ శేఖర్ బాబు, జోన్ ఛైర్మెన్ డెంకల సత్యనారాయణ, డీసీ మెంబర్ బుడిగె శ్రీనివాసులు, చామల మహేందర్ రెడ్డి, చామల జైపాల్ రెడ్డి, కప్పల శ్రీకాంత్, దునక వెంకన్న, వడ్లకొండ భిక్షం, మురారిశెట్టి కరుణాకర్, బట్ట సైదులు, చిర్రబోయిన శ్రీనివాస్, రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దుర్గమ్మ విగ్రహాలకు అనుమతి లేదు

### శాలిగౌరారం ఎస్ఐ బాబు

ప్రజావారధి/శాలిగౌరారం



శాలిగౌరారం మండలం లోని వివిధ గ్రామాల్లో నూతన దుర్గమ్మ విగ్రహాలు పెట్టేందుకు ఎవరికీ అనుమతి లేదని శాలిగౌరారం ఎస్ఐ పి.బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం విగ్రహాలు పెట్టిన వారు మాత్రమే ఈ సంవత్సరం పెట్టాలని, వారు కూడా తప్పనిసరిగా ఆన్‌లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని పోలీస్ స్టేషన్‌లో అందజేయాల న్నారు. విగ్రహాల వద్ద ఇద్దరు ఉండి పర్య వేక్షించాలని, డీజేలకు అనుమతి లేదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలని సూచించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
ఆదివారం
11 - 10 - 2026



# న్యాయవాది వీరస్వామి మాతృమూర్తికి నివాళి



ప్రజావారధి/శాలిగౌరారం

నకిరేకల్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది అక్కనపల్లి వీరస్వామి మాతృమూర్తి లక్ష్మమ్మ దశదినకర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనంజయ్య జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ శాలిగౌరారం మండల అధ్యక్షుడు చింత ధనంజయ్య జన్మదిన వేడుకలను శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (-ప్రజావారధి/శాలిగౌరారం)